మాట్లాడుతున్న గంగారావు

గడప దాటని పనులు

- జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాలు 732
- పనులకు ప్రతిపాదనలు పంపిన సచివాలయాలు 261
- పనుల గుర్తింపు, ఆమోదంలో ఆలస్యమే కారణం
- సాంకేతిక ఇబ్బందులూ మరో కారణం

గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు ఎంత వేగంగా పూర్తి చేయగలిగితే గ్రామాలు, పట్టణాల్లో నెలకొన్న సమస్యలు అంత తొందరగా పరిష్కారమవుతాయి. ఈ విషయం మంత్రులు, ఎమ్మెల్యేలకు తెలిసినా ఇతర కార్యక్రమాల హడావుడిలో వాటిని విస్మరిస్తున్నారు. దీంతో నిధులున్నా వాటిని వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రజాప్రతినిధులు వార్డులు, సచివాలయాల పరిధిలో గడపగడపకూ తిరుగుతున్న మేరకు పనుల గుర్తింపులోనూ జాప్యం చోటుచేసుకుంటోంది. ప్రజాప్రతినిధులు సిఫార్సు చేసిన పనులకు మండలస్థాయిలో తీర్మానం చేసి పంపడంలో జరుగుతున్న జాప్యం పనులు మందకొడిగా సాగడానికి దారితీస్తోంది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు, అందిస్తున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఇంటినీ ఎమ్మెల్యేలు సందర్శించేలా ప్రభుత్వం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గతేడాది మే 11వ తేదీన ప్రారంభించింది. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని అన్ని ఇళ్లకూ వెళ్లాలని ప్రజాప్రతినిధులను ఆదేశించింది. ఇందులో భాగంగా వారు పర్యటించిన ప్రాంతాల్లో మౌలిక వసతులు, కనీస సౌకర్యాలు కోసం, ప్రజల నుంచి వచ్చే వినతుల కోసం సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పున కేటాయిస్తూ గతేడాది ఆగస్టు 17వ తేదీన జిఒ నంబరు 123 విడుదల చేసింది. పనుల గుర్తింపు, మంజూరు, నిర్వహణ, పర్యవేక్షణపై ప్రత్యేక మార్గదర్శకాలను వెలువరించింది. ప్రతి ఎమ్మెల్యే నెలలో ఆరు పర్యాయాలు సచివాలయాలను సందర్శించాలని, ప్రతి సచివాలయానికి రెండుసార్లు వెళ్లాలని సూచించించినా, అన్ని నియోజకవర్గాల్లో అది అమలు కావడం లేదు. సచివాలయంలో అవసరమైన పనుల గుర్తింపు, పారిశుధ్యం, మరమ్మతుల నిర్వహణ పనులు సంబంధిత సచివాలయాలు కొంత పరిష్కరిస్తున్నా, ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన పనులు మాత్రం అడుగు పడడం లేదు.

261 సచివాలయాల నుంచే ప్రతిపాదనలు

న చివాలయంలో గుర్తించిన పని విలువ కనిష్టంగా రూ.లక్ష నుంచి గరిష్టంగా రూ.20 లక్షల వరకు ఉండాలని ఆదేశించింది. సచివాలయానికి కేటాయించిన నిధులతో తాగునీటి సరఫరా, రోడ్లు, కాలువలు, విద్యుత్ సరఫరా, ఇతర రకాల పనులను చేపట్టేందుకు అవకాశం ఉంది. ఒక సచివాలయం పరిధిలోని అన్ని ఇళ్లనూ సందర్శించిన తర్వాతే పనులకు సంబంధించిన ప్రతిపాదనలను పంపాల్సి ఉంటుంది. ఈ అంశం ప్రజాప్రతినిధుల సందర్శనపై ఆధారపడి ఉంటుంది. జిల్లాలో 732 సచివాలయాలు ఉండగా అందరూ కలిపి 335 సచివాలయాలను సందర్శించారు. వీటిలో 261 సచివాలయాల నుంచి 1588 పనులకు సంబంధించి మాత్రమే ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 1567 పనులకు అనుమతులు మంజూరు చేశారు. వీటి విలువ రూ.51.65 కోట్లుగా ఉంది. మరో 1242 పనులు ప్రగతిలో ఉన్నాయి.

బూర్జ : గోతులమయమైన రహదారి

ఒక్క పనీ పూర్తి కాని పరిస్థితి

సచివాలయాల వారీగా గుర్తించిన పనుల జాబితాను ఎంపిడిఒలు సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాల శాఖకు పంపుతున్నారు. వాటిలో నిబంధనల ప్రకారం ఉన్న పనులకు ఉన్నతాధికారులు అనుమతులు జారీ చేస్తున్నారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల్లో ఒక్కటీ పూర్తి కాలేదని తెలుస్తోంది. పనుల్లో అత్యధిక భాగం పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్‌శాఖలకు సంబంధించినవే ఉన్నట్లు అధికారులు చెప్తున్నారు. పంచాయతీరాజ్ ద్వారా చేపడుతున్న పనులపై ప్రభుత్వం కొత్తగా కొన్ని మార్గదర్శకాలు వెలువరించడం ఇందుకు కారణంగా కనిపిస్తోంది. గతంలో రూ.2.50 లక్షల పనిని నామినేషన్ పద్ధతిపై అప్పగించేవారు. ప్రభుత్వం కొత్తగా వెలువరించిన మార్గదర్శకాల ప్రకారం వాటికీ టెండర్లను పిలవాలని ఉత్తర్వులు ఇచ్చినటు అధికారులు చెప్తున్నారు. ఈ కారణంతో పనుల్లో కొంత జాప్యం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సందర్శించిన సచివాలయాల వివరాలు

నియోజకవర్గం	సందర్శించాల్సిన సచివాలయాలు	సందర్శించిన సచివాలయాలు
పలాస	88	48
ఆమదాలవలస	87	26
శ్రీకాకుళం	94	55
నరసన్నపేట	91	40
టెక్కలి	89	18
పాతపట్నం	91	48
ఇచ్ఛాపురం	94	48
ఎచ్చెర్ల	98	55

ప్రతిపాదనలు వేగంగా పంపేలా చర్యలు

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మండలాలు, మున్సిపాల్టీల్లో గుర్తించిన పనులను ఎంపిడిఒలు పంపాల్సి ఉంటుంది. వాటిని వేగంగా పంపేలా చర్యలు తీసుకుంటున్నాం. పనుల గుర్తింపు, తీర్మానాలు చేసి పంపడానికి కొంత సమయం పడుతోంది. పనులు పూర్తి, నిధుల చెల్లింపు ఇతర ప్రభుత్వ శాఖలు చూస్తున్నాయి. వచ్చిన ప్రతిపాదనలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపిస్తున్నాం. ప్రభుత్వం వాటిని పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్న పనులకు మంజూరు ఉత్తర్వులను జారీ చేస్తోంది.

- వి.ఎస్.ఎస్ లక్ష్మీప్రసన్న, ముఖ్య ప్రణాళిక అధికారి

అదానీవి అంతులేని అక్రమాలు

- హిండెన్‌బర్గ్ నివేదికతో బట్టబయలు
- ప్రభుత్వరంగ సంస్థలు ఒక్కొక్కటిగా స్వాధీనం
- స్వాధీనపరచని సంస్థలపై ఇడి, సిబిఐ దాడులు
- అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గంగారావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

దేశ, విదేశాల్లో అదానీ సాగించిన అక్రమాలకు అంతే లేదని విశాఖ జిల్లా అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన 'హిండెన్‌బర్గ్ నివేదిక - అదానీ అక్రమాలు, దేశ ప్రయోజనాలపై ప్రభావం' అన్న అంశంపై మంగళవారం నిర్వహించిన సెమినార్‌లో ముఖ్య వక్తగా ప్రసంగించారు. అదానీ రెండు రకాల మోసాలకు పాల్పడ్డారని చెప్పారు. స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేసి ఆస్తులను పెంచుకోవడంతో పాటు తనకు లేని ఆస్తులను చూపించి నమ్మించారన్నారు. మోడీ అధికారంలోకి రాక ముందు 2014లో అదానీ ఆస్తులు రూ.50 వేల కోట్లు ఉంటే, హిండెన్‌బర్గ్ నివేదిక వచ్చిన నాటికి రూ.18.90 లక్షల కోట్లకు పెరిగిందని చెప్పారు. షేర్ల ధరలు పెంచడానికి 570 సంస్థలను సృష్టించారని తెలిపారు. షేర్లు కొనుగోలు చేసిన సంస్థలు, ప్రజలతో పాటు బాండ్ల రూపంలో నిధులు ఇచ్చిన ఎస్‌బిఐ, ఎల్‌ఐసిలు తీవ్రంగా నష్టపోయాయని చెప్పారు. షేర్లలో ఇంత అక్రమాలు జరుగుతున్నా సెబీ, కంపెనీ వ్యవహారాలు చూస్తే ప్రభుత్వరంగ సంస్థలు అదానీ జోలికి వెళ్లలేదన్నారు.

మోడీ, అదానీ కలిసే ఈ కుంభకోణాలు సాగిస్తున్నారని విమర్శించారు. మోడీ హస్తం లేకుంటే అదానీ అక్రమాలపై జెపిసి వేయడానికి లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి కమిటీతో విచారణ చేసేందుకు ఎందుకు అంగీకరించడం లేదని ప్రశ్నించారు. అదానీ అక్రమాలు బయటపడుతుంటే దేశంపై దాడిగా మోడీ అభివర్ణిస్తున్నారని విమర్శించారు. దేశీయ పెట్టుబడిదారులకు నష్టం కలిగించడానికి విదేశీ పెట్టుబడిదారులు దెబ్బతీస్తున్నారంటూ ఆర్‌ఎస్‌ఎస్, విహెచ్‌పిలు మరోవైపు ప్రచారం చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని చెప్పారు. కార్పొరేట్లతో కలిసి అధికారం నిలుపుకోవడానికి మోడీని ఒక రాజకీయశక్తిగా ఆర్‌ఎస్‌ఎస్ ఉపయోగించుకుంటోందని విమర్శించారు.

మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో అదానీ సాగించిన అక్రమాలు కోకొల్లలు అని చెప్పారు. గంగవరం పోర్టులో 11 శాతంగా ఉన్న రాష్ట్ర వాటాను మోడీ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం అదానీకి అమ్మేసిందన్నారు. నవయుగ కంపెనీపై ఇడి, సిబిఐలతో మోడీ దాడులు చేయించి అదానీకి రూ.14 వేల కోట్లకు అప్పగించారని తెలిపారు. రాబోయే ఐదారేళ్లలో దేశంలోని పోర్టులన్నీ అదానీపరం కానున్నాయని చెప్పారు. ఎయిర్‌పోర్టుల నిర్మాణం, నిర్వహణలో అసలు అనుభవమే లేని అదానీకి మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడింటిని కట్టబెట్టారని తెలిపారు. ముంబయి ఎయిర్‌పోర్టును నిర్వహిస్తున్న జివికె సంస్థపై ఇడి, సిబిఐ కేసులు పెట్టి ఆ ఎయిర్‌పోర్టునూ అప్పగించేశారని చెప్పారు. మోడీ అండతో చిన్న చిన్న కార్పొరేట్, వ్యాపార సంస్థలను అదానీ మింగేస్తున్నారని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అదానీ స్వాధీనం చేసుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగానే మోడీ ప్రభుత్వం ప్లాంట్‌కు బొగ్గు, ఐరన్ గనులు ఇవ్వకుండా చేస్తోందన్నారు

రాష్ట్ర ప్రభుత్వాలకు అదనంగా 0.5 శాతం రుణాలు అందిస్తామనే పేరుతో విద్యుత్ సరఫరా, పంపిణీని అదానీకి కట్టబెట్టేందుకు రాష్ట్రాలకు మోడీ ప్రభుత్వం ఎర చూపుతోందన్నారు. అదానీ అక్రమాల నుంచి దృష్టి మరల్చేందుకు మతోన్మాదం పేరుతో జనం మధ్య చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. అదానీ అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నా జగన్, చంద్రబాబు మాట్లాడడం లేదన్నారు. పైగా గ్రీన్ ఎనర్జీ పేరుతో కడప, అనంతపురం, కర్నూలు, విజయనగరంతో పాటు అరకు, పాడేరు ప్రాంతాల్లోని 12 వేల ఎకరాలను జగన్ ప్రభుత్వం అదానీ కట్టబెడుతోందని చెప్పారు. విశాఖలోని డేటా సెంటర్‌కు 250 ఎకరాలను కేటాయించిందని చెప్పారు.

సెమినార్‌కు అధ్యక్షత వహించిన గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు వి.జి.కె మూర్తి మాట్లాడుతూ అత్యధిక మంది జనాభాను ప్రభావితం చేసే అంశాలను ఎంపిక చేసుకుని ప్రజలను చైతన్యం చేసేందుకు విజ్ఞాన కేంద్రం ద్వారా అనేక సెమినార్లు నిర్వహించామని చెప్పారు. కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎం ప్రభాకరరావు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ప్రజా, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇళ్ల ధ్వంసంతో ఉద్రిక్తత

- దళితుల ఇళ్ల నిర్మాణాలను కూల్చివేసిన టిడిపి నాయకులు
- టిడిపి నాయకుల ఇళ్లపై వైసిపి నాయకుల దాడి

ప్రజాశక్తి - నౌపడ

సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం జగనన్న కాలనీ స్థల వివాదంతో మంగళవారం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామానికి చెందిన దళితులు గొణప సునీత, నౌపడ తవిటమ్మ, బసవల భారతి, బసవల తులసమ్మ, గూచ ఆరుద్ర, అమ్మోజీ కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలను మంజూరు చేసింది. ఆ స్థలంపై కోర్టులో వివాదం నడుస్తోంది. వైసిపి నాయకుల ఆదేశాలతో దళిత కుటుంబాలు ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఆ స్థలం తమదేనని టిడిపికి చెందిన మాజీ సర్పంచ్ ఆరంగి వసంతరావు అనుయాయులు 12 మంది నిర్మాణం చేపడుతున్న ఆరు ఇళ్ల పునాదులను సోమవారం రాత్రి జెసిబితో కూల్చేశారు. అడ్డుకున్న తమపై దాడులు చేశారని బాధిత కుటుంబాలు సంతబొమ్మాళి పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలతోనే దళితులు నిర్మించుకుంటున్న ఇళ్లపై టిడిపి నాయకులు దాడులు చేశారని సర్పంచ్ మార్పు అశోక్ ఆరోపించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు 12 మందిపై కేసు నమోదు చేశారు. మంగళవారం సాయంత్రం బాధితులతో కలిసి వైసిపి నాయకులు టిడిపికి చెందిన బెండి విష్ణుమూర్తి ఇల్లుతో పాటు మరో ముగ్గురి ఇళ్లపై దాడులు చేసి ప్రహరీని ధ్వంసం చేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ మధుసూదనరావు తెలిపారు.

ధ్వంసం చేసిన ఇంటి నిర్మాణాన్ని చూపిస్తున్న బాధితులు

ఎమ్మెల్యే గో బ్యాక్

- రెడ్డి శాంతికి గిరిజనుల నిరసన సెగ
- బోయ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చడంపై ఆగ్రహం
- కార్యక్రమంలో పాల్గొనకుండా వెనుదిరిగిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మెళియాపుట్టి

పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతికి గిరిజనుల నుంచి నిరసన సెగ తగిలింది. బోయ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానం చేయడాన్ని నిరసిస్తూ ఆమె కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. 'జగనన్న మా భవిష్యత్' కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే శాంతి మండలంలోని పరశురాంపురం పంచాయతీకి మంగళవారం వచ్చారు. ప్లకార్డులు చేపట్టుకున్న గిరిజనులు గ్రామంలోకి రానీయకుండా ఆమె వాహనాన్ని అడ్డుకున్నారు. ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. బోయ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చుతూ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం పెడుతుంటే గిరిజన ప్రాంత ఎమ్మెల్యేగా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఇప్పటికే గిరిజనులకు చెందిన అనేక హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. గిరిజన జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయింపు గానీ, సంక్షేమ పథకాలు గానీ అమలు చేయడం లేదన్నారు. బోయ, వాల్మీకులను గిరిజనుల్లో చేర్చడం ద్వారా గిరిజనులు మరిన్ని హక్కులు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. వారిని నచ్చజెప్పేందుకు ఎమ్మెల్యే, పలువురు వైసిపి నాయకులు విఫలయత్నం చేశారు. దీంతో ఆమె కార్యక్రమానికి హాజరు కాకుండా వెనుదిరగాల్సి వచ్చింది.

నిరసన తెలియజేస్తున్న గిరిజనులు

తక్షణమే డిఎస్‌సి నిర్వహించాలి

శ్రీకాకుళం అర్బన్ : రాష్ట్రంలో కొన్నేళ్లుగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోచుకోలేదని, తక్షణమే డిఎస్‌సి నిర్వహించి పోస్టులు భర్తీ చేయాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌ను ఆయన ఛాంబరులో మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. నాలుగేళ్లుగా ప్రభుత్వం డిఎస్‌సి నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రంలో లక్షలాది మంది బిఇడి, టిటిసి నిరుద్యోగ యువత నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామందికి వయోపరిమితి దాటిపోయే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం వెంటనే డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేసి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పేరుతో రూ.కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, మెరుగైన విద్యకు పోస్టులను భర్తీ చేయాలన్నారు.

గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

ఎస్‌పి జి.ఆర్ రాధిక

ప్రజాశక్తి - శ్రీకాకుళం

గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెంచాలని ఎస్‌పి జి.ఆర్ రాధిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులను ఆదేశించారు. జిల్లాలో పూర్తిస్థాయిలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విభాగం అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఎస్‌ఇబి జాయింట్ డైరెక్టర్ ఎం.వి నాగమణికంఠ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ రహదారులు, మారుమూల ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

పార్సిల్ సర్వీసెస్, ట్రాన్స్‌పోర్టు కార్యాలయాలను తరచూ తనిఖీ చేసి ఎటువంటి అక్రమ రవాణాకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షుణ్ణంగా పరిశీలించాకే పార్సిల్‌కు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించాలని తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో మొబైల్ టాస్క్‌ఫోర్స్‌ల పనితీరుపై ఆరా తీసి, వాహనాల తనిఖీలను ఉధృతం చేయాలని సూచించారు. గ్రామాల్లో నాటుసారా విక్రయ కేంద్రాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో దాడులు, కార్డెన్ సెర్చ్ నిర్వహించాలన్నారు. సమావేశంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కె.పి గోపాల్, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, సంబంధిత సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలి

టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

ప్రజాశక్తి - పొందూరు

రాష్ట్రంలో అరాచక వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. మండలంలోని అచ్చిపోలవలస, సింగూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు మొదలైందని, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమితో జగన్మోహన్ రెడ్డి అభద్రతాభావంలోకి వెళ్లిపోయారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం సంక్షేమం పేరుతో దోపిడీ చేస్తోందని ఆరోపించారు.

కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహన్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి బలగ శంకరభాస్కరరావు, మండల ఉపాధ్యక్షుడు బాడాన శేషగిరినాయుడు, ప్రధాన కార్యదర్శి వి.మురళి, జి.జగన్నాథం, బి.సత్యం, ఎం.సీతారామారావు, గణపతి, పైడి వాసుదేవరావు, పైడి రామారావు, సీపాన భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

బ్రోకర్ల దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

- గెలిచినా, ఓడినా అందరికీ తోడుగా ఉంటా
- రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, గార

చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను దోచుకున్నారని, సంక్షేమ ఫలాలు అందిస్తున్న వైసిపి ప్రభుత్వంపై ఆ కమిటీల బ్రోకర్లు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గార మండలం కళింగపట్నం, శ్రీకాకుళం నగరంలోని వరం స్కూల్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఆసరా సభల్లో ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికల్లో ఓటు వేసి జగన్ ప్రభుత్వానికి అధికారం ఇవ్వడం వల్లే ఈ పథకాలన్నీ సాధ్యమయ్యాయని తెలిపారు. తిరిగి అధికారం కట్టబెడితే ఈ పథకాలు అమలవుతాయన్నారు. జన్మభూమి కమిటీల పేరిట ఊరికి నలుగురు బ్రోకర్లను తయారు చేసి చంద్రబాబు వదిలారన్నారు. వారంతా ఇప్పుడు అబద్ధాలు చెప్తూ ఊళ్లల్లో తిరుగుతున్నారని చెప్పారు. రాజ్యాంగ వ్యవస్థలను కాపాడే ప్రయత్నం మీడియా చేయాలి గానీ అసత్య ప్రచారాలు కాదన్నారు. తాను గెలిచినా, ఓడినా మీ అందరికీ తోడుగా ఉంటానని తెలిపారు. అనంతరం నమూనా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, వైసిపి నాయకులు ధర్మాన రామ్ మనోహర్ నాయుడు, కార్పొరేషన్ల చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, ఎంపిపి గొండు రఘురాం, వైస్ ఎంపిపిలు ఎ.రామకృష్ణ, అంధవరపు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ బదిలీ

పలాస : పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ టి.రాజగోపాల్ బదిలీ అయ్యారు. ఆయనకు ఫుడ్ సేఫ్టీ అధికారిగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజగోపాల్ 2021 ఫిబ్రవరి 13వ తేదీన పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన స్థానంలో ఇన్‌ఛార్జి కమిషనర్‌గా మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్ఐ అప్పలస్వామిని ప్రభుత్వం నియమించింది.

కమిషనర్‌కు సత్కారం

మున్సిపల్ కమిషనర్ రాజగోపాల్‌ను మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డు సచివాలయాల అధికారులు మంగళవారం రాత్రి సన్మానించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ పలాసలో పనిచేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. తనకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమయపాలనతో గరిష్ట కూలి

ఆమదాలవలస, గార : పని ప్రదేశాల్లో సమయపాలన పాటించడం ద్వారా గరిష్ట కూలి పొందాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జి.వి చిట్టిరాజు అన్నారు. ఆమదాలవలస మండలంలోని కట్యాచార్యులపేట, గార మండలంలోని తూలుగు పంచాయతీ పరిధిలో చేపడుతున్న అమృత్ సరోవర్ చెరువు అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ సిబ్బంది, కూలీలతో మాట్లాడుతూ ప్రతిరోజూ కనీసం ఆరు గంటల సమయం పనిచేయాలని, అలా పనులు చేస్తే గరిష్ట కూలి రూ.270 వరకు పొందవచ్చన్నారు. గరిష్ట కూలి పొందేందుకు ఎంతమేర పనిచేయాలన్న అంశంపై సిబ్బంది కూలీలకు అవగాహన కల్పించాలని చెప్పారు. చేపట్టిన పనులు గ్రామానికి, ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా కూలీలు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. పనుల్లో నాణ్యతతో పాటు పారదర్శకత ఉండాలన్నారు. వంద రోజుల ఉపాధి పని దినాల కల్పనపై సిబ్బంది దృష్టిసారించాలని సూచించారు. లక్ష్యాలను చేరుకోని సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎపిఒలు సంధ్యారాణి, జెఇ నారంనాయుడు, అప్పలనరసమ్మ, ఇసి రాము, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
I.P. 3/2023

Between:
Bagathi Sridevi -Petitioner
And:
Mallidi Srinivasa Reddy and others. -Respondents

To,
R-1. Mallidi Srinivasa Reddy, S/o late Satyanarayana, aged 50 years, Business, R/o Door No. 7-9-7, Chepala Veedhi, Srikakulam town & Srikakulam District.
R-2. Kanithi Dharmarao, S/o Ramarao, aged 38 years, Private Employee, R/o Hitch Apartments, Block No.4, Hose No. 104, Patrunivalasa village, Srikakulam mandal in Srikakulam District.
R-3. T. Tejarao, S/o not known, aged 30 years, Business, R/o Bejjipalli village, Nandigam mandal in Srikakulam District.
R-4. Unkili Kondalarao, S/o not known, aged 30 years, Business, R/o Singupuram village, Srikakulam mandal in Srikakulam District.
R-5. Putchala Sindhu, W/o Prakash Raju, aged 40 years, Private School Teacher, R/o Singupuram village, Beside Sivalayam, Srikakulammandal in Srikakulam District.
R-6. Savalapuram Madhusudhanarao, S/o not known, aged 29 years, business, R/o Hiramandalam village, Hiramanadalam mandal in Srikakulam District.
R-7. The Branch Manager, Fullerton India Credit Company Ltd., Srikakulam Branch, O/o,Krishnapark, Palakonda Road, Srikakulam town & Srikakulam Distrcit

Take notice that the insolvency petition filed by the above named petitioner is posted for hearing at **10.30 AM., on 20-04-2023** before the Honourable Senior Civil Judge Court, Srikakulam, and if you wasn't to contest the matter you may do so either in person or by a duly instructed pleader and if you fail to show cause matter will be decided in your absence and expert.

// By court order //
AMPOLU SANDYARANI, H. ATCHINNAIDU, Advocates, Srikakulam

రికార్డులను పరిశీలిస్తున్న రాహుల్‌కుమార్ రెడ్డి

సబ్ కలెక్టర్ స్థల పరిశీలన

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మండలంలోని నర్సాపురంలో సచివాలయం, వెల్నెస్ సెంటర్, గోవిందపురం సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్ల నిర్మాణానికి దాతలు స్థలాలను అందజేశారు. ఈ స్థలాలను టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ భవనాలకు దానం చేసిన వ్యక్తులకు వారు కోరుకున్న దగ్గర స్థలం బదలాయిస్తామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ జె.చలమయ్య, ఆర్ఐ చంద్రమౌళి, సర్వేయర్ బాలారెడ్డి, సర్పంచ్ రెయ్య రామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే రుంకుహనుమంతుపురం ప్రభుత్వ భూమిలోని అక్రమ రెయ్యల చెరువులను పరిశీలించారు. రెవెన్యూ గ్రూపు పరిధిలోని సర్వే నంబరు 315లో ఉన్న 250 ఎకరాలు ప్రభుత్వ భూమిలో అక్రమ రెయ్యల చెరువులు ఉన్నట్లు గుర్తించారు. వారం రోజుల్లో వాటిని తొలగించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు.

ప్రజలను వంచిస్తున్న కేంద్రం

ప్రజాశక్తి- టెక్కలి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలను వంచిస్తూ... పాలన సాగిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పేడాడ పరమేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కార్పొరేట్ వ్యక్తులకు రెడ్ కార్పెట్ పరిచి పేదలపై మోయలేని భారాలను వేస్తున్నారన్నారు. డిజిటల్ రూపే మాయజాలమని అన్నారు. ఫోన్ పే, గూగుల్ పే వినియోగం ద్వారా కూడా ఆర్థిక భారం ప్రజలపై మోపడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ హయాంలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పన్నుల పేరుతో నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతు పేదలకు చుక్కలు చూపిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని విలువైన ఆస్తులను అదానీ కంపెనీలకు కట్టబెట్టేందుకు యత్నిస్తుందన్నారు. రెండు పర్యాయాలు దేశాన్ని పాలించే నరేంద్రమోడీ మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారన్నారు. కొన్ని మీడియాలను అడ్డం పెట్టుకుని తనకు తానే మేధావినని మోడీ ప్రచారం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. బిజెపి వైఫల్యాలను గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించేందుకు ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. మరలా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈయనతో పాటు నియోజకవర్గ నాయకులు కోత మధుసూదన రావు, పొట్నూరు ధర్మారావు, సాసుమహంతి ధర్మారావు ఉన్నారు.

దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

రవికుమార్

ఆమదాలవలస : తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్న మీడియాలు చేస్తున్న దుష్ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని వైసిపి ప్రచార విభాగం జోనల్ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పట్టణంలోని బొడ్డేపల్లిపేటలో ఉన్న జగనన్న ప్రజా సేవా కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల సిఎం జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటన గురించి, మంత్రివర్గ విస్తరణ, ముందస్తు ఎన్నికలు, పోలవరం ప్రాజెక్టు తదితర విషయాలపై చేస్తున్న విష ప్రచారాలను ప్రజలందరూ నిశితంగా గమనించాలని కోరారు. ఈ బూటకపు ప్రచారాలు అంతా టిడిపి ఎన్నికల ప్రచారంలో భాగమేనని అన్నారు.

చెరువు గట్టుపై ఆక్రమణల జోరు

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలో అధికారుల అండ ఉంటే ఆక్రమణదారులకు కొండంత అండ ఉన్నట్లేనని పలువురు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే... పట్టణ నడిబొడ్డున ఉన్న పాలబండ చెరువు గట్టుపై కొందరు ఆక్రమణదారులు షాపులు పెట్టారు. రెండుసార్లు వీటిని రెవెన్యూ అధికారులు తొలగించారు. ప్రభుత్వ స్థలం అంటూ రెవెన్యూ అధికారులు బోర్డును ఏర్పాటు చేశారు కూడా. దానిని ఆక్రమణదారులు తొలగించి ఏడు షాపులను ఏర్పాటు చేయడంతో స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కానీ, ముచ్చటగా మూడోసారి అదే స్థలంలో ఆక్రమణలు చేసి షాపులను ఏర్పాటు చేశారు. అయితే ఈసారి అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో పట్టణ ప్రజలు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ అధినాయకుడు మౌఖిక ఆదేశాలతో అధికారులు భయపడుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం భవిష్యత్‌లో మరిన్ని ఆక్రమణలకు చేయూతనిచ్చినట్లు అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఆక్రమణదారులు ఏర్పాటు చేసిన షాపుల్లో గచ్చులు, తదితర సిమెంట్ పనులను దర్జాగా కానిచ్చేస్తున్నారు. ఇదేమిటని ఎవరైనా ప్రశ్నిస్తే అధికార పార్టీ నాయకులకు అధికారులు అనుమతి ఇచ్చారని, అందువల్లే షాపులను సిద్ధం చేసుకుంటున్నామని ఆక్రమణదారులు బదులిస్తుండడంతో పట్టణ ప్రజలు అవాక్కవుతున్నారు. పేదలు సెంటు స్థలంలో ఇళ్లు కట్టుకుంటే కూల్చేసే అధికారులు... ఆక్రమణలు అడ్డుకోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణల పర్వానికి తెరదించాలని పట్టణ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఇదే విషయమై శ్రీకాకుళం ఆర్‌డిఒ బి.శాంతిని వివరణ కోరగా, తహశీల్దార్ ఎస్.గణపతి ఓ పనిపై హైకోర్టుకు వెళ్లారని, తిరిగి రాగానే ఆక్రమణలను తొలగిస్తానని ఆదేశిస్తానని ఆమె బదులిచ్చారు.

కొత్తగా ఏర్పాటు చేసిన షాపులు

మహిళల ఆర్థిక భరోసాకు ‘ఆసరా’

ఆమదాలవలస : నమూనా చెక్కును అందజేస్తున్న స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఆసరా మూడో విడత సంబరాలు మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా లబ్ధిదారులకు నమూనా చెక్కులను పంపిణీ చేశారు. ముందుగా సిఎం చిత్రపటానికి డ్వాక్రా మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఆంధ్రా అభివృద్ధికి సిఎం కృషి చేస్తున్నారని అన్నారు. మాజీ సిఎం చంద్రబాబునాయుడు మాయమాటలను ఎవరూ నమ్మరని అన్నారు. సోనియా గాంధీని ఎదిరించి వైసిపిని స్థాపించి తన తడాఖా చూపించారని అన్నారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురామరాజు మాట్లాడుతూ ఆసరా పథకం వలన మహిళా సాధికారతకు దోహదపడుతుందన్నారు. మండలంలో 934 స్వయం సహాయక గ్రూపుల్లోని 9,354 మంది మహిళలకు రూ.6,67,98,043 రుణమాఫీ వర్తిస్తుందని, మున్సిపాలిటీ పరిధిలో 616 స్వయం సహాయక గ్రూపుల్లోని 6,295 మంది మహిళలకు రూ.4,48,25,574 రుణమాఫీ వర్తించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి బెండి గోవిందరావు, ఎంపిపి ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, తమ్మినేని చిరంజీవినాగ్, వైసిపి నాయకులు బొడ్డేపల్లి రమేష్‌కుమార్, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, బొడ్డేపల్లి రాజు, డిఆర్‌డిఎ పీడీ డి.విద్యాసాగర్, ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ కె.అప్పలనాయుడు, ఎపిఎం పైడి కూర్మారావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డితో మహిళా సాధికారిత సాధ్యపడుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. పట్టణంలో రాజీవ్ టూరిజం పార్కులో వైఎస్ఆర్ ఆసరా మూడో విడత సంబరాలను నిర్వహించి లబ్ధిదారులకు నమూనా చెక్కును అందజేశారు. ముందుగా జగన్ చిత్రపటానికి స్వయం సహాయక పొదుపు సంఘాల మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సీడ్ ఎపి చైర్మన్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ సల్ల సుగుణదేవ రాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాభాల స్వర్ణమణి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ తాడి ఆదిరెడ్డి, సాలినా ఢిల్లీ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : నమూనా చెక్కును అందజేస్తున్న విజయ

ధర్మాన వ్యాఖ్యలు ఆక్షేపణీయం

సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు గొండు శంకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

గొండు శంకర్

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఇటీవల ఆసరా సభల్లో చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితంగా, ఆక్షేపణీయంగా ఉన్నాయని టిడిపి నాయకులు, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ-ఎ కాలనీలో ఉన్న ఆయన నివాసంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల సమావేశాల్లో ధర్మాన మాట్లాడుతున్న తీరు ఆయనలోని అసహనానికి నిదర్శనమన్నారు. 2024 ఎన్నికల్లో తాను గెలిస్తే మీకు చాకిరీ చేస్తాను, ఓడిపోతే స్నేహితుడిగా ఉంటానని ఆయన చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు అధికారం కట్టబెడితే సేవ చేస్తాననడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం డబ్బులు పంచుతున్నారని పదేపదే మంత్రి చెపుతున్నారని, జగన్ ఇంట్లో నుంచి తీసుకొచ్చి ఇస్తున్నారా? అని మహిళలే ప్రశ్నిస్తున్నారని అన్నారు.

దువ్వుపేటలో తాగునీరు సరఫరా

శ్రీకాకుళం నియోజకవర్గం పరిదిలోని గార మండలం శ్రీకూర్మం పంచాయతీ దువ్వుపేట ప్రజల దాహార్తిని గొండు శంకర్ తీర్చారు. గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ దేవత ఉత్సవాల్లో స్థానికుల అభ్యర్థన మేరకు మంగళవారం నుంచి వాటర్ ట్యాంకు ద్వారా ఇంటింటికీ నీటిని సరఫరా చేస్తున్నామని అన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

క్రీడా దుస్తులను చూపిస్తున్న విద్యార్థినులు

క్రీడా దుస్తులు పంపిణీ

ఇచ్ఛాపురం : పట్టణంలోని పురుషోత్తపురం మున్సిపల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడా దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. ఇదే పాఠశాలలో పనిచేస్తున్న ఫాల్గుణరావు కుమార్తె సాత్విక పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లత, ఉపాధ్యాయులు దేవరాజు, రాజగోపాల్, రామప్రసాద్, ఈశ్వరి, సత్యకుమారి, ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, నీలిమ పాల్గొన్నారు.

‘జగనన్నే మా భవిష్యత్’ ప్రారంభం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని పెద్దలక్ష్మీపురంలో గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జగనన్న మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం సచివాలయ కన్వీనర్లకు జగనన్న నువ్వే మా భవిష్యత్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి రాణా ఈశ్వరమ్మ, ఉదయ్ కుమార్, జెడ్‌పిటిసి ఎండయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లానా బాలరాజు, వైసిపి మండల కన్వీనర్ పల్లి యోగి, తహశీల్దార్ పి.సరోజని, ఎంపిడిఒ పి.చంద్రకుమారి పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

ఆమదాలవలస : నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి- ఆమదాలవలస

న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మి డిమాండ్ చేశారు. ఢిల్లీలో నడిబొడ్డున న్యాయవాదిని దుండగులు కాల్చి చంపిన ఘటనకు నిరసనగా మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సమావేశం నిర్వహించి దాడులకు నిరసనగా కోర్టు విధులను బహిష్కరించాలని కార్యవర్గ సభ్యులతో కలిసి ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజమండ్రి బార్ అసోసియేషన్ సభ్యులు దుగ్గిరాల సతీష్‌పై ఈ నెల 2న అక్కడి వన్ టౌన్ పోలీసులు చేసిన దాడిని ఖండిస్తున్నామని అన్నారు. న్యాయవాదులపై జరిగే దాడులను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని, వారి ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు తమ్మినేని అన్నంనాయుడు, బొడ్డేపల్లి మోహనరావు, బూర్లె సీతారాం, డోల రమణ, గురుగుబెల్లి ప్రభాకరరావు, వాడవలస రాజేశ్వరరావు, హనుమంతు అచ్చంనాయుడు పాల్గొన్నారు.

టెక్కలి : నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

టెక్కలి : దేశంలో న్యాయవాదులకు రక్షణ కల్పించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు దివ్వల వివేకానంద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక సీనియర్ సివిల్ కోర్టు ముందు నిరసన తెలిపారు. రాజమండ్రిలో దుగ్గిరాల సుభాష్ అనే న్యాయవాదిపై పోలీసులు వ్యవహరించిన తీరు అన్యాయమన్నారు. బాధ్యులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు దాడి ధర్మారావు, వైకుంఠరావు పాణిగ్రాహి, బెండి గౌరీపతి, పొట్నూరు ఆనందరావు, ఎస్.సూర్యారావు, సాయిరాజ్, పైల చంద్రుడు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు ‘తెప్పల‘కు ఆహ్వానం

కృష్ణమూర్తి

పలాస : అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐఎస్ఒ) గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యాన చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో ఈ నెల 9, 10, 11 తేదీ తిరుపతిలో ‘మహతి ఆడిటోరియంలో ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు పలాస జనజాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డాక్టర్ తెప్పల కృష్ణమూర్తికి శ్రీశ్రీ కళావేదిక నుంచి మంగలవారం ఆహ్వానం వచ్చింది. సీనియర్ రచయితగా, నటునిగా, లయనిజంలో సభ్యునిగా అన్నే అవార్డులు, రివార్డులు కైసం చేసుకున్న కృష్ణమూర్తికి ఆహ్వానం రావడంపై లయన్స్ క్లబ్స్ జనజాగృతి, లలిత కళారంజని సభ్యులు అభినందనలు తెలిపారు.

నేడు విశ్రాంత ఉద్యోగుల సమావేశం

టెక్కలి : టెక్కలి సబ్ ట్రజరీ కార్యాలయం పరిధిలోని విశ్రాంత ఉద్యోగుల సమావేశం ఈ నెల 5న సంఘ కార్యాలయ భవనంలో నిర్వహించనున్నామని సంఘ అధ్యక్షులు రోణంకి రామచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల ఇకెవైసి, ఆధార్ కార్డుతో అనుసంధానం, పాన్ కార్డుతో లింకేజ్, వంటి సమస్యలు పరిష్కరించనున్నామని అన్నారు. ఈ సమావేశానికి టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి మండలాలకు చెందిన విశ్రాంత ఉద్యోగులు హాజరుకావాలని కోరారు.

నేడు ‘ఆసరా’ సంబరాలు

ఉషారాణి

పొందూరు: పొందూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు మూడో విడత వైఎస్ఆర్ ఆసరా సంబరాలను నిర్వహిస్తున్నట్లు ఎంపిపి కిల్లి ఉషారాణి, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, ఎపిఎం గురుగుబెల్లి శ్యామలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొంటారని అన్నారు. మండలంలో 1319 స్వయం సహాయక సంఘాల్లోని 15,121 మంది సభ్యులకు రూ.9,45,27,890లను ప్రభుత్వం వారి ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. మండలంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు, విఒఎలు, అధికారులు, నాయకులు పాల్గొవాలని కోరారు.

రేపు లావేరు మండల సమావేశం

లావేరు : లావేరు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 6న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లుట్ట అమ్మజమ్మ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. సమావేశానికి జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరుకావాలన్నారు. అన్నిశాఖాధికారులూ పూర్తి సమాచారంతో సకాలంలో హాజరుకావాలని సూచించారు.

అక్రమ నిర్మాణదారునిపై చర్యలు తీసుకోవాలి

టెక్కలి : దళితుని డి-పట్టా భూముల్లో ఉన్న చెట్లను నరికి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు యడ్ల గోపి డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆట్లాడారు. ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో దళిత మహిళ టొంప సులోచనకు చెందిన ల్యాండ్ సీలింగ్ భుముల్లో ఉన్న చెట్లను నరికివేయడం దారుణమన్నారు. ఈ విషయమై పలు మార్లు జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని వాపోయారు. బాధితురాలిపై దాడికి పాల్పడిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈయనతో పాటు ఆర్‌టిఐ ఉద్యమ నాయకులు అనపాన షణ్ముఖరావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పంచిరెడ్డి అప్పారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కర్రి అమ్మారావు, వి.దుర్గాప్రసాద్ ఉన్నారు.

సుదర్శనరావు కుటుంబాన్ని ఆదుకుంటాం

ఆర్‌డిఒ శాంతి

ప్రజాశక్తి- బూర్జ

మండలంలోని ఉప్పినివలస పంచాయతీ ఎబిసి పేట సరాబులతోటలో గత నెలలో పేకాట విషయంపై హత్యకు గురైన దళిత యువకుడు జమ్మాన సుదర్శనరావు కుటుంబ సభ్యులను ప్రభుత్వం నుంచి అన్ని విధాలా ఆదుకుంటామని శ్రీకాకుళం ఆర్‌డిఒ శాంతి అన్నారు. మండలంలోని నీలంపేటలో మృతుని భార్య స్వర్ణలతను మంగళవారం పరామర్శించారు. జరిగిన ఘటనపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి బీమా సాయం కింద రూ.8.12 లక్షలు త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఇల్ల స్థలం, మృతుడి భార్యకు అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. రెండు ఎకరాల వ్యవసాయ భూమిని సేకరించి అందించాలని తహశీల్దార్ రమణారావుకు ఆదేశించారు. సర్పంచ్ జల్లు ఆదినారాయణ, ఎంపిటిసి మజ్జి నర్సింగరావు పాల్గొన్నారు.

డిఎస్‌పి దర్యాప్తు

గత నెలలో మండలంలోని ఉప్పినివలస పంచాయతీ ఎబిసి పేట సరాబులపేటలో జమ్మున సుదర్శనరావు హత్యకు గురయ్యారని, దీనిపై దర్యాప్తు చేపట్టి న్యాయం చేయాలని మృతుడి భార్య స్వర్ణలత ఇటీవల ఎస్‌పి జి.ఆర్.రాధికకు ఫిర్యాదు చేసింది. ఎస్‌పి ఆదేశాల మేరకు శ్రీకాకుళం డిఎస్‌పి వాసుదేవరావు నీలంపేట చేరుకుని మృతుని భార్యను, కుటుంబ సభ్యులను విచారణ చేపట్టి వివరాలు సేకరించారు. ఈయనతో పాటు ఎస్ఐ అశోక్‌బాబు ఉన్నారు.

పరామర్శిస్తున్న ఆర్‌డిఒ శాంతి

మాజీ సైనికుల ధర్నా

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వన్ ర్యాంకు వన్ పెన్షన్-2లో మాజీ సైనికులకు ఎదురవుతున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సమాఖ్య అధ్యక్షులు కటకం పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మాజీ సైనికులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి సంఘీభావంగా జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిలిటరీ సర్వీస్ పే, డిజేబిలిటీ పెన్షన్ అన్ని రాంకులు ఒకేలా ఉండాలన్నారు. సైనిక వితంతువుల పెన్షన్ ఏడేళ్ల తరువాత నార్మల్ ఫ్యామిలీ పెన్షన్‌గా మారుస్తుండడంతో వీరనారీలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జెసి ఎం.నవీన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సైనికుల సమాఖ్య జిల్లా చైర్మన్ గ్రూప్ కెప్టెన్ పి.ఈశ్వరరావు, హానరరీ ప్రెసిడెంట్లు బి.సంజీవరావు, టి.కృష్ణారావు, వైస్ ప్రెసిడెంట్ వి.సూర్యనారాయణ, జనరల్ సెక్రటరీ ఎస్.రామారావు, మహిళా సెక్రటరీ పి.పద్మావతి, జాయింట్ సెక్రటరీ పి.మురళీధరరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మాజీ సైనికులు

పింఛన్ల పంపిణీ

రణస్థలం : మండలంలోని జె.ఆర్.పురం పంచాయతీ ధన్నానపేటలో సామాజిక పింఛన్లను మూడు జిల్లాల వైసిపి విద్యార్థి విభాగం జోనల్ ఇన్‌ఛార్జి వడ్డాది పాణికుమార్ పంపిణీ చేశారు. జె.ఆర్.పురం ఉప సర్పంచ్. సచివాలయం కన్వీనర్ సీతారాం, శ్రీరామ్ పాల్గొన్నారు.

కవిటి : కిడ్నీ వ్యాధి నివారణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, కిడ్నీ బాధితులకు అన్ని విధాల అండదండగా ఉంటోందని వైస్ ఎంపిపి పూడి నేతాజీ అన్నారు. మండలంలో నూతనంగా మంజూరైన డయాలసిస్ పింఛన్లను అందజేశారు. కిడ్నీ రోగులకు అందిస్తున్న పింఛన్ వారికి ఆర్థిక భరోసా అందిస్తోందని కొనియాడారు.

ఉల్లాసంగా... ఉత్సాహంగా

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మండలంలోని బోరుభద్ర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు మంగళవారం వీడ్కో సభ నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు ఉల్లాసంగా... ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోవిందరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న పిల్లలకు భవిష్యత్‌లో ఎంత కష్టం ఎదురైనా తట్టుకుని నిలబడే విధంగా నైతిక విలువలు నేర్పిస్తామన్నారు. పోటీ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులే రాణిస్తున్నారని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులూ తమపిల్లలను ప్రాథమిక దశ నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం సినీ నృత్యాలకు డాన్సులు చేశారు. ప్రస్తుత విద్యావ్యవస్థ ఎలా అభివృద్ధి చెందుతుందో అని తెలియజేసిన నాటకం ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో చైర్మన్ జ్యోతి, ఉపాధ్యాయులు శ్యామ్‌కుమార్, భవాని, సిఆర్‌పి కృష్ణారావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు ముద్దపు ఆనందరావు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఉద్యోగాల పేరుతో మోసం

కొత్తూరు : మండలంలోని గురండికు చెందిన బోర దేవదాస్, కొత్తూరు రెల్లి వీధికి చెందిన ధూళి రమేష్‌బాబుల కుమారులకు ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడికి చెందిన విశ్రాంత ఎక్సైజ్ ఎస్ఐ సింగు సింహాచలం రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసగించాడని బాధితులు ఫిర్యాదు చేశారని ఎస్ఐ ఎం.గోవింద్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు... రమేష్‌బాబు ద్వారా పరియమైన సింహాచలం రైల్వే ఉన్నతాధికారులు తనకు తెలుసని, ఉద్యోగాలు ఇస్తానని నమ్మబలికారు. దీంతో బాధితులు 2010 నుంచి 2014 మధ్య కాలంలో పలు దఫాలుగా దేవాదాస్ రూ.36 లక్షలు, రమేష్‌బాబు రూ.1.5 లక్షలు ఇచ్చారు. ఎప్పటికీ ఉద్యోగం రాకపోవడంతో మోసపోయామని గుర్తించి డబ్బులు ఇవ్వాలని తిరిగి కోరారు. ఇప్పటికీ డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితులు ఫిర్యాదు చేశారని తెలిపారు.

న్యాయవాది మృతి

రామారావు (ఫైల్)

సోంపేట : సోంపేటకు చెందిన సీనియర్ న్యాయవాది సనపల రామారావు మంగళవారం మృతి చెందారు. ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో చికిత్స నిమిత్తం విశాఖపట్నంలోని ఆస్పత్రిలో కుటుంబ సభ్యులు చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృత్యువాత పడ్డాడు. సాయంత్రం స్వగ్రామం లక్కవరంలో దహన సంస్కారాలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఆయన మృతిపై బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.పున్నయ్య, న్యాయవాదులు కె.ఎస్.పి.బాబు, డి.చలపతి, సీర నాగభూషణం, మడ్డు సర్వేశ్వరరావు, విసి పట్నాయక్, జి.ఎస్.శైలేంద్ర, ధర్మారావు, బాలకృష్ణ తమ సంతాపం తెలియజేశారు.

అన్నదానం చేస్తున్న ఎస్‌పి రాధిక

అన్నదానం

ఎచ్చెర్ల : ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసు కార్యాలయంలోని కోదండరామ ఆలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌పి జి.ఆర్.రాధిక పాల్గొని స్వయంగా అన్నదానం చేశారు. పరిసర గ్రామాల నుంచి రెండు వేల మంది యాత్రికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్‌పి ప్రసాదరావు, ఆర్ఐలు ఉమామహేశ్వరావు, ప్రదీప్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగులు

జీతాలు చెల్లించాలని వినతి

నౌపడ : సంతబొమ్మాళి మండలంలోని సమగ్ర శిక్షా అభియాన్‌లో కాంట్రాక్టు, అవుట్ సోర్సిగ్ ఉద్యోగులకు రెండు నెలలుగా జీతాలు లేవని, తక్షణమే జీతాలు చెల్లించాలని కోరారు. ఈ మేరకు ఎంఇఒ జలుమూరు చిన్నవాడును మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. గత రెండు నెలలుగా జీతాలు లేకపోవడంతో అల్లాడిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సమగ్ర శిక్షా అభియాన్ మండల కో-ఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సిఆర్‌పిలు, పార్ట్‌టైమ్ ఇనస్ట్రక్టర్లు, అశోక్, పతిత పాల్గొన్నారు.

వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

రూ.2.04 లక్షలకు వేలంపాట ఖరారు

కొత్తూరు : మండలంలోని కర్లెమ్మ పంచాయతీ ఆశీల వేలం పాటను స్థానిక సచివాలయంలో సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్‌దాసు నాయుడు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ ఆశీల వేలం పాటలో 115 మంది పాల్గొన్నారు. కొత్తూరు ఎస్‌సి వీధికి చెందిన కోనూరు బాబూరావు రూ.2.04 లక్షలకు పాట పాడి ఆశీల వేలంను దక్కించుకున్నారని ఇఒపిఆర్‌డి కృష్ణారావు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి రామ నారాయణ, ఎంపిటిసి గౌరి, లోతుగెడ్డ తిరుపతిరావు, ఉప సర్పంచ్ పోతాల మణికంఠ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కృష్ణారావు

సంక్షేమ పథకాలపై అవగాహన

పోలాకి: ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు వారికి చేరువయ్యేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని వైసిపి మండల కన్వీనర్ కణితి కృష్ణారావు సూచించారు. మండలంలోని పోలాకి, పలిపేట, ఉరజాం, అంపలాం, కొత్తరేవు తదితర సచివాలయాల్లో కన్వీనర్లకు, గృహసారథులకు మంగళవారం అవగాహన కల్పించారు. అనంతరం కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, వైసిపి నాయకులు కణితి సత్తిబాబు, ఆర్.త్రినాథరావు, చింతాడ ఉమా పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఇచ్ఛాపురం : రైల్వే గేట్ వద్ద యువ సూర్య ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రూరల్ ఎస్ఐ రామకృష్ణ, డాక్టర్ దేవేంద్ర మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు చైర్మన్, న్యాయవాది ఎం.రాంబాబు 17 ఏళ్లుగా సమాజానికి సేవలందిస్తున్నారని అన్నారు. ఈ చలివేంద్రం వల్ల చుట్టూ పక్కల గ్రామస్తుల దాహార్తీతీర్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో రూరల్ హెచ్‌సి రామారావు, చిన్ని, భైరి, కె.గోపి, కె.నారాయణ, ఈశ్వరరావు, వరద రాజ్, శ్రీను, అభిమన్యు సాహు, చరణ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటరావు, సాయికృష్ణ

భూ కబ్జాలపై కోర్టుకు వెళ్లండి

ప్రజాశక్తి- పలాస

పలాస నియోజకవర్గంలో భూకబ్జాలకు పాల్పడుతున్నట్లు టిడిపి నాయకులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, అవి నిజమని మీకు అనిపిస్తే న్యాయస్థానానికి ఆశ్రయించాలని పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావుచిట్టి, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ అన్నారు. స్థానిక వైసిపి ప్రగతి భవన్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమని, కానీ, ఒక వ్యక్తిని టార్గెట్ చేస్తూ వ్యక్తిగత విమర్శలు చేయడం, హేలన చేస్తూ మాట్లాడటం గౌతు శిరీషకే చెల్లిందని అన్నారు. మహిళగా ఆమె రాజకీయాల్లో వ్యవహరించడం లేదని, నియంతలా వ్యవహరిస్తున్నారని అన్నారు. పలాసలో ఎక్కడ ఏమి జరిగినా అది మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకి ఆపాదించడం సరామామూలే అయిపోయిందన్నారు. ఇటీవల కుత్తుం లక్ష్మణ్‌కుమార్‌పై జరిగిన దాడికి మంత్రికి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ఇచ్ఛాపురానికి చెందిన నర్తు నరేంద్ర కుటుంబ సభ్యుల భూమిని మీ కార్యకర్తలు ఏలా చేజిక్కుంచుకున్నారో మీరే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భూములు ఆక్రమించుకుని అమ్ముకు తింటామంటే భూ యజమానులు ఎవరూ ఊరుకోరని, ఆ దిశగా భూ తగాదాలు జరిగాయని, ఆ విషయం తెలియక టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ పలాస వచ్చి మంత్రిపై అవాక్కులు చవాక్కులు మాట్లాడం సరైన పద్ధతి కాదన్నారు. మరోసారి కూన రవి వాస్తవాలు తెలియకుండా మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే పలాస ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో మండల సచివాయ కన్వీనర్ దువ్వాడ రవికుమార్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు కొర్ల సంతోష్ కుమార్, ఉద్దానం పంచాయతీల వైసిపి అధ్యక్షులు సైని దేసయ్య, మామిడి నర్సింహమూర్తి, సర్పంచ్ తామడ మధన్, ఎంపిటిసి ఎం.పాపారావు, గొండు మోహన్ పాల్గొన్నారు.

అచ్చెన్నను కలిసిన నాయకులు

అచ్చెన్నను కలిసిన నాయకులు

కోటబొమ్మాళి: ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల మధ్య ఎండగట్టేందుకు టిడిపి నాయకులు కలిసికట్టుగా పోరాడాలని రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. అచ్చెన్నాయుడు నిమ్మాడలో తన క్యాంపు కార్యాయలంలో ఉన్నారన్న విషయం తెలుసుకున్న కార్యకర్తలు, నాయకులు మంగళవారం మర్యాదపూర్వకం కలిశారు. కార్యకర్తలకు టిడిపి అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కలిసిన వారిలో నందిగాం మండలం ఎస్‌సి సెల్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సన్మానిస్తున్న వెంకటలక్ష్మి

మణికంఠకు సన్మానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

బెంగుళూరుకు చెందిన సెంట్‌ఫాల్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంకు మేనేజర్ టి.మణికంఠకు చేయూత మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యాన సన్మానించారు. బ్లడ్ బ్యాంకు కార్యాలయంలో స్వచ్ఛందం సంస్థ అధ్యక్షులు వైశ్యరాజు వెంకటలక్ష్మి మంగళవారం ఆయనకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఆయన సామాజిక సేవలో ఎంతో కీలకంగా వ్యవహరించారని అన్నారు. ఆయన సేవలను గుర్తించి డాక్టరేట్ ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. సంస్థ గౌరవ అధ్యక్షులు కోరాడ హరగోపాల్ మాట్లాడుతూ బెంగుళూరుకు చెందిన సెంట్ ఫాల్ యూనివర్సిటీ మణికంఠ సేవలను గుర్తించి డాక్టరేట్ అందించడం జిల్లాకు దక్కిన గౌరవం అన్నారు. మరెన్నో సేవా పురస్కారాలు అందుకుని అందరికీ స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సభ్యులు దేవరశెట్టి అమరనాథ్, భవానీ, సింహాచలం, బాలామణి, అరుణ, సంగీత, శైలజ, సత్యవతి, లింగరాజు, జ్యోతమ్మ, కృష్ణవేణి, లక్ష్మి పాల్గొన్నారు.

హెల్పింగ్ వారియర్స్ వితరణ

పలాస : మండలంలోని బ్రాహ్మణతర్లకు చెందిన మామిడి లక్ష్మీదేవి కుడి కాలుకు ఇన్ఫెక్షన్ సోకడంతో ఇబ్బందులు పడుతుంది. ఆపరేషన్ నిమిత్తం బ్రాహ్మణ తర్ల హెల్పింగ్ వారియర్స్ రూ.17 వేలు ఆర్థికసాయాన్ని మంగళవారం అందజేశారు. ఆపరేషన్‌కు అవసరమైన రక్తం దానం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కార్యక్రమంలో లోకనాథం, వేణుగోపాల్, పూన విజయ్, కోరాడ హరశంకర్ పాల్గొన్నారు.

'గౌతు' కుటుంబాన్ని విమర్శించే స్థాయి లేదు

ప్రజాశక్తి- పలాస

కీర్తిశేషులు సర్దార్ గౌతు లచ్చన్న, ఆయన కుటుంబీకులను విమర్శించే స్థాయి వైసిపి నాయకులకు లేదని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు హెచ్చరించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం మంగళవారం విలేకరుల సమావేశంలో లక్ష్మణ్‌కుమార్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ ధ్వజమెత్తారు. గౌతు కుటుంబం పలాస నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసన్నారు. గౌతు కుటుంబంపై ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ ఆక్షేపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మున్సిపల్ కార్యాలయంలో మంత్రి అప్పలరాజు సమక్షంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో జరిగిన భూకబ్జాలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారని అన్నారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోకుండా తిరిగి టిడిపి నాయకులపై ఆరోపణలు ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. లక్ష్మణ్‌కుమార్‌పై దాడి చేయడం వల్లే గౌతు శిరీష తీవ్రస్థాయిలో స్పందించారన్నారు. వెంకన్న చౌదరిపై చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు బి.నాగరాజు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, జోగ మల్లి, డొక్కరి శంకర్, టంకాల రవి శంకర్ గుప్త పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విఠల్‌రావు

దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

మాట్లాడుతున్న వసంతస్వామి

ప్రజాశక్తి- పలాస

మండలంలోని రామకృష్ణాపురం జాతీయ రహదారిపై టిడిపి మండల అధ్యక్షుడు, గురుదాసుపురం సర్పంచ్ ప్రతినిధి కుత్తుం లక్ష్మణ్ కుమార్‌పై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని అగ్నికుల క్షత్రియ జిల్లా అధ్యక్షులు గౌరకల వసంతస్వామి అన్నారు. కాశీబుగ్గలో అగ్నికుల క్షత్రియ సంఘం ఆధ్వర్యాన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. లక్ష్మణ్ కుమార్‌పై దాడి చేసిన నర్తు ప్రేమకుమారు, ఆయన అనుచరులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. స్థానిక మంత్రి సీదిరి అప్పలరాజు స్పందించి అగ్నికుల క్షత్రియలపై జరిగిన దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించి మత్స్యకారుల ఐక్యతకు తోడ్పాటును అందించాలని అన్నారు. ఉద్దాన ప్రాంతంలో ఇటువంటి ఘటనలు ఎన్నడూ చోటు చేసుకోలేదన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు తిమ్మల విజయ్‌కుమార్, మండల అధ్యక్షులు గర్తం తులసీరావు, మండల కార్యదర్శి తామాడ అప్పారావు, పట్టణ అధ్యక్షులు కుత్తుం లోకనాథం, పట్టణ కార్యదర్శి దున్న గురుమూర్తి, పట్టణ కోశాధికారి బి.బాలరాజు, సోంపేట మండలం అధ్యక్షులు తెప్పల కృష్ణారావు పాల్గొన్నారు.

కిట్లను పంపిణీ చేస్తున్న రమణమూర్తి

నవధాన్యాల విత్తన కిట్లు పంపిణీ

ఆమదాలవలస : మండలంలోని నిమ్మతొర్లాడలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యాన రైతులకు నవధాన్యాల విత్తన కిట్ల కిట్స్‌ను మంగళవారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జి.కె.వలస మాజీ సర్పంచ్ కోరుకొండ రమణమూర్తి మాట్లాడుతూ ప్రకృతి సేద్యంలో పంటలు పండించడం మానవాళికి అవసరమన్నారు. నవధాన్య విత్తనాలను వేసుకోవడంతో నేల సారవంతంగా మారి అధిక దిగుబడులు పొందవచ్చునన్నారు.వారి సలహాలు, సూచనలు మేరకు ఎరువులు, పురుగు మందులు వాడితే మంచి దిగుబడులు సాధ్యమవుతాయని అన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నక్క చిరంజీవి, తిరుపతి, మల్లేష్, లక్ష్మి, కృష్ణవేణి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

శివాజీ పరామర్శ

పలాస : మండలంలోని రామకృష్ణాపురం జాతీయ రహదారిపై జరిగిన దాడిలో టిడిపి అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ్ కుమార్ గాయపడ్డాడు. దీంతో ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గౌతు శ్యాం సుందర శివాజీ ఆస్పత్రికి మంగళవారం పరామర్శించారు. ఆయనతో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, టిడిపి రాష్ట్ర బిసిసెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, నాగరాజు, డొక్కరి శంకర్, జోగ మల్లి ఉన్నారు.

పరామర్శిస్తున్న శివాజీ

డెమో నిర్వహిస్తున్న సభ్యులు

ప్రమాదాల నివారణపై శిక్షణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలోని ఎచ్చెర్ల మండలం పొన్నాడ వద్ద ఉన్న స్మార్ట్‌కం టెక్నాలజీ లిమిటెడ్‌లో జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యాన ఎన్‌డిఆర్ఎఫ్ బృందం కెమికల్ ఆక్సిడెంట్ హాండ్లింగ్ రెస్క్యూ ఆపరేషన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పరిశ్రమ నుంచి అమోనియా గ్యాస్ లీకై ప్రమాదం సంభవిస్తే సత్వర నివారణ చర్యలు, సమీప గ్రామాల ప్రజలు, అందులో ఉన్న కార్మికులను ఎలా రక్షించుకోవాలి అనే అంశంపై డెమో నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌డిఆర్ఎఫ్ కమాండర్ సుశాంత్‌కుమార్ బెహరా, ఎం.వి.నాయుడు, స్మార్ట్‌కెమ్ టెక్నాలజీస్ లిమిటెడ్ సీనియర్ జనరల్ మేనేజర్ పి.చంద్రశేఖరరావు, హెచ్‌ఆర్ మేనేజర్ రాజేశ్వరరావు, ఎం.పవన్‌కుమార్ పాల్గొన్నారు.

పోస్టర్‌ను అందజేస్తున్న రామ్మోహనరావు

రాపాకలో 'జనం కోసం జనసేన'

పొందూరు: మండలంలోని రాపాక కూడలిలో ఆమదాల వలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మో హనరావు అధ్యక్షతన మంగళవారం జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లిజనసేన పార్టీ సిద్ధాంతాలు, వ్యూహం, అధినేత కౌలు రైతులకు అండగా నిల బడే విధానం, నియోజకవర్గంలో పార్టీ గెలిస్తే ప్రజల పక్షాన నిలబడి చేసే పనులు వివిధ అంశాలతో కూడిన పోస్టర్లను అందజేశారు. ఈయనతో పాటు మండల నాయకులు యలకల రమణ, చిన్నంనాయుడు, లోలుగు సురేష్, అసిరి నాయుడు, శిమ్మినాయుడు, వసంత్, ప్రసాద్, గోవింద, గణేష్, జగదీష్, రాజు, సింహాద్రి, సూరిబాబు, మున్న, మణి ఉన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ గోవిందరావు

'స్ఫూర్తి'పై అవగాహన

ఇచ్ఛాపురం : జిల్లా పోలీస్ ఆధ్వర్యాన స్ఫూర్తి కార్యక్రమ ద్వారా మహిళల భద్రతపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పట్టణ ఎస్ఐ గోవిందరావు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో స్ఫూర్తిగాపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో మహిళల భద్రతపై పోలీసు అధికారులు తీసుకుంటున్న చర్యలు గురించి అవగాహన కల్పి స్తున్నామని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ భారతిదివ్య మాట్లాడుతూ పోలీస్‌శాఖ స్ఫూర్తి అనే కార్యక్రమంలో భాగంగా మహిళల భద్రత-మా బాధ్యత అనే ఉపశీర్షికతో అవగాహన పెంచడం అభినందనీయమన్నారు. భవిషత్‌లో మహిలలపై పోలీసులకు ఉన్న శ్రద్ధ ప్రస్ఫుటంగా కనిపిస్తుందన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మంజుల

వంగర: బార్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం రాజాంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బి.మంజు ల, ఉపాధ్యక్షునిగా భవానీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా డోల కిరణ్, సహాయ కార్యదర్శిగా నక్క మురళీధర్, కోశాధికారిగా అల్లెన సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంజుల అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల ఆమెకు పలువురు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.